కాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 04-10-2025 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. భవిష్యత్ కు నేతృత్వం వహించే విధంగా తమ ప్రభుత్వం యువతను సన్నద్ధం చేస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.
2. దేశ వ్యాప్తంగా ఆప్ కీ పుంజీ అప్ కా అధికార్ ప్రచారాన్ని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రారంభించారు.
3. గాజాలో బందీలుగా ఉన్న ఇజ్రాయెలీ శరణార్థులందరిని విడుదల చేయాలన్న హమాస్ నిర్ణయాన్ని ప్రపంచ నాయకులు ఈరోజు స్వాగతించారు.
4. ఆస్ట్రేలియాలో జరగనున్న మూడు మ్యాచ్ ల వన్డే క్రికెట్ సిరీస్ కు భారత నూతన కెప్టెన్ గా శుభ్ మన్ గిల్ ను బీసీసీఐ నియమించింది.

---------------------------

**REV PM- YOUTH SCHEME**

యువజనుల నైపుణ్యాల అభివృద్ధికి తోడ్పడే 62 వేల కోట్ల రూపాయలు విలువ చేసే వివిధ పథకాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు ప్రారంభించారు. దీనివల్ల దేశవ్యాప్తంగా యువజనులకు విద్యా, నైపుణ్యం, ఔత్సాహిక పారిశ్రామిక అవకాశాల్లో నిర్ణయాత్మకమైన ప్రోత్సాహం లభిస్తుంది. న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ల లో జరుగుతున్న కౌశల్ దీక్షాన్త్ సమారోహలో ప్రధానమంత్రి ప్రధానమంత్రి స్కిల్లింగ్ ఎంప్లాయిబిలిటీ ట్రాన్స్ఫర్మేషన్ త్రు అప్ గ్రేడెడ్ ఐటిఐ పిఎం సేతు పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి మాట్లాడుతూ.. జాతి నిర్మాణంలో నైపుణ్యం అనేది ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని అన్నారు. తమ ప్రభుత్వం భవిష్యత్తుకు నేతృత్వం వహించే విధంగా యువశక్తిని సన్నద్ధం చేస్తోందని,

నైపుణ్యాల అభివృద్ధి పైన సృజనాత్మకత పైన దృష్టి సారిస్తున్నామని చెప్పారు. మన దేశం విజ్ఞానానికి నైపుణ్యానికి కేంద్రమని మేధో సంపత్తి మనకున్న అతి పెద్ద బలమని ప్రధానమంత్రి చెప్పారు ఐటిఐలు కేవలం పారిశ్రామిక విద్యా కేంద్రాలే కాదని ఆత్మనిర్భర్ భారత్ కు వర్క్ షాపులని మోదీ అన్నారు.

**S/B - PM MODI**

దేశవ్యాప్తంగా వెయ్యికి పైగా ఐటీఐలకు పీఎం-సేతు పథకం ప్రయోజనం చేకూరుస్తుందని, వాటిని అప్‌గ్రేడ్ చేసి, ఆధునిక యంత్రాలను ప్రవేశపెడతామని ప్రధానమంత్రి అన్నారు. పీఎం-సేతు దేశ యువతను ప్రపంచ నైపుణ్య డిమాండ్లతో అనుసంధానిస్తుందని మోదీ చెప్పారు.

**S/B - PM MODI**

**NSD**

-------------------------

**SITHARAMAN-PUNJI**

దేశ వ్యాప్తంగా ఆప్ కీ పుంజీ అప్ కా అధికార్ ప్రచారాన్ని గుజరాత్ లోని గాంధీ నగర్ నుంచి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రారంభించారు. ఆర్థిక వ్యవస్థలోని వివిధ విభాగాలలో ఉన్న క్లెయిమ్ చేయని ఆర్థిక ఆస్తులను త్వరితగతిన పరిష్కారం చేయడం ఈ ప్రచారం ముఖ్య లక్ష్యం. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... క్లెయిమ్ చేయని డిపాజిట్లను వారి చట్టబద్ధమైన హక్కు దారులకు అందించేలా ఈ కార్యక్రమం సహాయపడుతుందని మంత్రి అన్నారు. ఆర్థిక సంస్థలకు హక్కుదారులకు మధ్య ఉన్న దూరాన్ని తగ్గిస్తూ ప్రజలకు ఆర్థిక సాధికారత చేకూర్చడానికి ఇది ముఖ్యమైన అడుగని మంత్రి అన్నారు.

**S/B - NIRMALA SEETHARAMAN**

**NSD**

-------------------------

**AMIT SHAH**

వచ్చే ఏడాది మార్చి 31 నాటికి దేశాన్ని వామపక్ష తీవ్రవాదం నుంచి విముక్తం చేస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా చెప్పారు. మావోయిస్టులు హింసకాండ విడనాడి జనజీవన స్రవంతిలో చేరాలని పిలుపునిస్తూ సాయుధ పోరాటం పథంలో ముందుకి సాగే వారు భద్రత దళాల నుంచి కఠిన చర్య ఎదుర్కొంటారని హెచ్చరించారు. ఛత్తీస్ గడ్ లోని జగదల్ పూర్ లో

ఈరోజు బస్తర్ దసరా లోకోత్సవంలో మంత్రి మాట్లాడుతూ.. బస్తర్ ప్రాంతంలో నక్సలైట్ సమస్య వల్ల ఆ ప్రాంతం దీర్ఘకాలంగా అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు.

**S/B - AMITH SHAH**

**NSD**

------------------------

**CBI - Operation Chakra**

హెచ్‌పీజెడ్ క్రిప్టో కరెన్సీ టోకెన్ మోసం కేసులో సోదాలు నిర్వహించి పెద్ద ఎత్తున జరుగుతున్న వందల కోట్ల రూపాయల విలువైన అంతర్జాతీయ సైబర్ మోసాన్ని కేంద్ర దర్యాప్తు సంస్థ వెలుగులోకి తీసుకువచ్చింది. ఆపరేషన్ చక్ర-V లో భాగంగా, ఢిల్లీ ఎన్‌సీఆర్, హైదరాబాద్, బెంగళూరులలో నిన్న ఏడు ప్రాంతాలలో సోదాలు నిర్వహించబడ్డాయి. నేరారోపణకు సంబంధించిన డిజిటల్ సాక్ష్యాలు, ఆర్థిక రికార్డులను నమోదు చేశారు. ఈ కేసులో ఐదుగురు నిందితులను సీబీఐ అరెస్టు చేసింది.

**NSD**

------------------------

**PM- NADDA-SWASTH ABHIYAN**

స్వస్థ్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని అత్యంత ప్రభావవంతంగా భారత స్త్రీ శక్తికి ఉపయోగపడే విధంగా మార్చడానికి అవిశ్రాంతంగా కృషి చేసిన వారందరిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసించారు. కేంద్ర మంత్రి జేపీ నడ్డా, సాజిక మాధ్యమ పోస్టుకు స్పందిస్తూ… ప్రధానమంత్రి ఈ కార్యక్రమాన్ని జెన్ భాగీధారి-ప్రజల భాగస్వామ్యానికి ఒక ఉదాహరణ అని అభివర్ణించారు. ఇటువంటి కార్యక్రమాలు ప్రజల జీవితాలు మెరుగవడంతో పాటు ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడానికి దోహదపడతాయని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

**NSD**

------------------------

**MP - COUGH SYRUP**

మధ్యప్రదేశ్‌లోని ఛింద్వారా జిల్లాలో తొమ్మిది మంది పిల్లలు కిడ్నీ ఇన్ఫెక్షన్ కారణంగా మరణించారని అనుమానిస్తున్న నేపథ్యంలో, ఆ రాష్ట్ర ప్రభుత్వం కోల్డ్‌రిఫ్ సిరప్ అమ్మకాలను నిషేధించింది. ఛింద్వారాలో కోల్డ్‌రిఫ్ సిరప్ కారణంగా పిల్లలు మరణించడం అత్యంత

విషాదకరం అని సామాజిక మాధ్యమ పోస్టులో మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ పేర్కొన్నారు.

**NSD**

**-------------------------**

**HEALTH MINISTRY - COUGH SYRUP**

కాగా ఈ మరణాలకు కారణాన్ని గుర్తించేందుకు నమూనాలు, ఇతర అంశాలపై తమ విశ్లేషణను కొనసాగిస్తున్నట్లు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ  తెలియజేసింది. ఈ బృందంలో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ , ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్, సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ CDSCO, ఎయిమ్స్ నాగ్‌పూర్ కు సంబంధించిన నిపుణులు ఉన్నారు. మధ్యప్రదేశ్ ప్రభుత్వం అభ్యర్థన మేరకు, తమిళనాడు ఫుడ్ సేఫ్టీ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్, కాంచీపురంలోని శ్రేసన్ ఫార్మా నుండి సేకరించిన కోల్డ్ రిఫ్ దగ్గు సిరప్ నమూనాలను పరీక్షించగా, డైథైలీన్ గ్లైకాల్ అనుమతించదగిన పరిమితికి మించి ఉన్నట్లు ఫలితాలు ధృవీకరించాయి.

**NSD**

**-------------------------**

**REV. REAX - GAZA HOSTAGES**

గాజాలో బందీలుగా ఉన్న ఇజ్రాయెల్ శరణార్థులందరిని విడుదల చేయాలన్న హమాస్ నిర్ణయాన్ని అమెరికా శాంతి ప్రతిపాదనకు అంగీకరించాలనే హమాస్ ప్రకటనను ప్రపంచ నాయకులు ఈరోజు స్వాగతించారు. ప్రస్తుత సంఘర్షణలో ఇది ఒక ముఖ్యమైన మలుపు అని వారు అభిప్రాయపడ్డారు. ఇజ్రాయెల్-హమాస్ మధ్య యుద్ధాన్ని పరిష్కరించే లక్ష్యంతో, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన 20-సూత్రాల శాంతి ప్రణాళిక  నేపథ్యంలో ఈ ప్రకటన వెలువడింది. బ్రిటన్ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్, హమాస్ తీసుకున్న నిర్ణయాన్ని శత్రుత్వాలను అంతం చేయడానికి ఒక ప్రధాన చర్యగా అభివర్ణించారు.  కాల్పుల విరమణ సులభతరం చేయడానికి, బందీలను తిరిగి పంపడానికి,  గాజాలోని పౌరులకు మానవతా సహాయం అందేలా చూడటానికి ఈ ప్రణాళికను అమలు చేయవలసిన ప్రాముఖ్యతను

తెలియచేశారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, ఆస్ట్రేలియా ప్రధానమంత్రి ఆంథోనీ అల్బనీస్ కూడా ఈ పరిణామాన్ని స్వాగతిస్తూ ఒప్పందాన్ని పూర్తిగా అమలు చేయాలని హమాస్‌ను కోరారు. న్యూజిలాండ్ ప్రధానమంత్రి క్రిస్టోఫర్ లక్సన్, హమాస్ ప్రకటనను ఒక సానుకూల చర్యగా అభివర్ణించారు.

**NSD**

**-------------------------**

**NEW ODI TEAM**

ఆస్ట్రేలియాలో జరగనున్న మూడు మ్యాచ్ ల వన్డే క్రికెట్ సిరీస్ కు రోహిత్ శర్మ స్థానంలో భారత నూతన కెప్టెన్ గా శుభ్ మాన్ గిల్ ని నియమించారు. వన్ డే జట్టుకు గిల్ నేతృత్వం వహించడం ఇదే తొలిసారి. ఇంతకు ముందు టెస్ట్ మ్యాచ్ లకు, టి20 మ్యాచ్ లకు నేతృత్వం వహించారు. వన్డే మ్యాచ్ ల అనంతరం ఐదు మ్యాచ్ ల టి20 సిరీస్ కు భారత క్రికెట్ నియంత్రణ బోర్డు భారత జట్టును ప్రకటించింది.

**NSD**

**-------------------------**

**REV. DAY CRICKET TEST**

అహ్మదాబాద్ లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగిన మొదటి టెస్ట్ మ్యాచ్‌లో భారత్, వెస్టిండీస్‌ను ఒక ఇన్నింగ్స్, 140 పరుగుల తేడాతో ఓడించి, రెండు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0 ఆధిక్యం సాధించింది. మొదటి ఇన్నింగ్స్‌లో వెస్టిండీస్‌ను 162 పరుగులకు ఆలౌట్ చేసిన అనంతరం భారత్ తమ ఇన్నింగ్స్‌ను 448 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. రెండవ ఇన్నింగ్స్‌లో వెస్టిండీస్ 146 పరుగులకే ఆలౌట్ అయింది. ఈ సిరీస్‌లో రెండవ మ్యాచ్ ఈ నెల 10వ తేదీ నుండి ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరగనుంది.

**NSD**

**-------------------------**

**FASTAG AMENDMENT**

2008 జాతీయ రహదారుల రుసుము రేట్లు నిర్ధారణ వసూలు నిబంధనలను కేంద్ర ప్రభుత్వం సవరించింది. కొత్త నిబంధన ప్రకారం సరైన ఫాస్ట్ ట్యాగ్ లేకుండా టోల్ ప్లాజాలోకి ప్రవేశించే

వాహనాలకు రెట్టింపు రుసుము విధిస్తారు. నగదులో చెల్లించే వాహనదారులు రెట్టింపు చెల్లించవలసి ఉంటుందని యూపీఐ ద్వారా చెల్లించే వాహనదారులు 1.25 రెట్ల రుసుము చెల్లించవలసి ఉంటుందని నిబంధనలో పేర్కొన్నారు.

**NSD**

-------------------------

**BS DP-1 04.10.2025**

**REV PM- YOUTH SCHEME**

Prime Minister Narendra Modi today unveiled various youth-focused initiatives worth over 62 thousand crore rupees, giving a decisive push to education, skilling and entrepreneurship across the country. During the Kaushal Deekshant Samaroh which is being held at Vigyan Bhawan in New Delhi, the Prime Minister launched the Pradhan Mantri Skilling and Employability Transformation through Upgraded ITIs- PM - SETU.

Addressing the gathering after launching the various youth-focused initiatives, the Prime Minister said, skill plays an important role in nation building. He said, his government is preparing the Yuva Shakti to lead the future with a strong focus on skilling and innovation. He highlighted that India is a country of knowledge and skill and intellectual strength is the greatest power of the country. He mentioned that ITIs are not only premier institutions of industrial education but are also the workshops of an Aatmanirbhar Bharat.

**( Byte- Narendra Modi)**

The Prime Minister said that the PM-SETU scheme will benefit over one thousand ITIs across the country as they will be upgraded and modern machines will be introduced. He emphasised that the PM-SETU will connect country's youth with the world's skill demands.

**( Byte- Narendra Modi)**

Recalling the contribution of Bharat Ratna Karpoori Thakur, the Prime

Minister said that he devoted his entire life to social service. Mr Modi said that the skill university which is being established in his name will serve as a powerful means to carry forward that vision.

**( Byte- Narendra Modi)**

The Prime Minister also said that GST Bachat Utsav' is currently underway in the country and it is a time for double bonus for the youth of Bihar. The Prime Minister also congratulated the youth of Bihar and the country for the reduction in GST.

On this occasion, Mr Modi also inaugurated one thousand 200 Vocational Skill Labs established in 400 Navodaya Vidyalayas and 200 Eklavya Model Residential Schools across 34 States and Union Territories. The Prime Minister also launched Bihar's revamped Mukhyamantri Nishchay Svyam Sahayata Bhatta Yojana, under which nearly five lakh graduate youth every year will receive a monthly allowance of one thousand rupees for two years, along with free skill training. Prime Minister Narendra Modi also felicitated 46 All India Toppers from Industrial Training Institutes under the Ministry of Skill Development and Entrepreneurship at the event. Union Minister of Skill Development and Entrepreneurship Jayant Singh also reiterated Mr Modi's vision of making the country a global skill centre.

Bihar Chief Minister Nitish Kumar joined the event virtually.

**<><> Anupam/ Ph/ Anand 1246**

**BS :: LAXMI DP-I 04.10.2025**

**SITHARAMAN-PUNJI**

Union Finance Minister Nirmala Sitharaman today launched the nationwide 'Aapki Punji Aapka Adhikar' campaign from Gandhinagar, Gujarat. The campaign aims to facilitate the speedy settlement of unclaimed financial assets lying across various sectors of the financial system.

Addressing the gathering, the Finance Minister said, the campaign will ensure the rightful return of unclaimed deposits to their legitimate claimants. She urged to spread awareness about the initiative to ensure access to beneficiaries. Emphasizing the importance of bridging the gap

between financial institutions and claimants, she said, this step is crucial for the financial empowerment of the people.

**(S/B-Nirmala Sitharaman)**

Speaking on the occasion, Gujarat's Finance Minister Kanubhai Desai described the campaign as a benchmark in citizen-centric governance. He assured that unclaimed assets lying with various financial institutions in Gujarat would be settled promptly. The minister also expressed gratitude to the Central Government for launching several citizen-centric initiatives, including income tax relief and GST **reforms**.

Over the next three months, the campaign will cover every district in the country. It will focus on the easy and speedy resolution of unclaimed assets held by banks, insurance companies, pension funds, and stock and mutual fund companies. One lakh 82 thousand crore worth of unclaimed assets are currently lying with various financial institutions across the country. During the event, several claimants were awarded certificates confirming the retrieval of their unclaimed assets.

**<>Aparna Khunt/Gandhinagar/MAIL/1335**

**GAURAV** **EP-I**
**04-10-2025**

**FASTag-AMENDMENT**

Government has amended National Highways Fee (Determination of Rates and Collection) Rules, 2008. Under the new rule, vehicles entering a fee plaza without a valid, functional FASTag will be charged twice the applicable user fee, if the fee payment is made in cash. Users, who opt to pay the fee via the Unified Payment Interface (UPI), will be charged only 1.25 times the applicable user fee for that category of the vehicle. The new rules will come into effect from the 15$^{th}$ of next month. The Ministry of Road Transport and Highways said that the new amendment aims to strengthen the fee collection process, enhance transparency in toll collection and promote ease of commuting for the National Highway users. The Ministry further added that the revised rules will encourage the adoption of digital payments, enhance transparency in toll operations, and improve the overall user experience on National Highways.

**PRIYA/1538 HRS**